**STUAP**

**రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్**

**The State Teachers' Union, Andhra Pradesh**

**STU**

H.No. : 14-13-11, S.T.U. Bhavan, Kutumba Rao Street, Hanuman Peta, Vijayawada - 3, Ph : 0866 - 2578959

# CPS ఉద్యోగి PRAN A/C.నందు నమోదుకాబడిన Master Detailsను <u>Form-S2</u> & ఫోటో, సంతకమును <u>Form-S7 & S8</u> ద్వారా సవరణపై వివరణ

**కూర్పు:** శ్రీ డి. దేవరత్నం స్కూలు అసిస్టెంట్(లెక్కలు)
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
పిడుగురాళ్ళ-522413,గుంటూరు జిల్లా.9949407437.

శ్రీ షేక్ మహమ్మద్ రఫీ, సె.గ్రే.టీ. .
మం.ప.ప్రా.పాఠశాల(సీతారాంపురంతండా)
పిడుగురాళ్ళ-522413, గుంటూరు జిల్లా.9290794844

జి.ఓ.నెం.653,654,655,తేది.22-09-2004 ప్రకారంగా ది.01-09-2004 తదుపరి ఉద్యోగంలోకి చేరిన వారు ఈ నూతన పెన్షన్ విధానంలోకి రావడం తెలిసినదే. సి.పి.యస్. వర్తించే ప్రతి ఉపాధ్యాయుడు విధులలో చేరిన వెంటనే ట్రెజరీ ఐ.డి. నెంబరు పొందిన వెంటనే Govt. Memo No.F2/13188/2013,Dt.08-02-2018 of DTA, AP, Amaravathi వారి సూచనల ప్రకారంగా రివైజ్డ్ చేయబడినCSRF (COMMON Subscriber Registration Form) ద్వారాS5,S6 Covering Letterతో PRAN A/C. No. కోసం Facility Centres కు సంబంధిత నోడల్ అధికారుల ద్వారా (DDO /STO) పంపుకొని మాత్రమే PRAN KIT విధిగా పొందవలెను.

ఈ ప్రాన్ అకౌంటు కేటాయింపు సందర్భంలో ఉద్యోగి యొక్క వ్యక్తిగత, నామినీ, బ్యాంక్ అకౌంటు, స్కీము, ఎంప్లాయిమెంటు, KYC వివరాలు, మరియు అకౌంటు నందు జమకాబడిన వివరాలు <u>www.npscra.nsdl.co.in</u> & <u>www.cra-nsdl.com</u> ద్వారా చూచుకొనుటకు **I-PIN PASSWORD** సప్లయి చేస్తారు. ఈ చర్యలో భాగంగా పాస్‌వర్డ్ పూర్తిగా మరిచి పోయిన సందర్భంలో **PASSWORD** తిరిగి పొందుటకుగాను మనమే వ్యక్తిగతంగా ఆన్‌లైన్ ద్వారా INSTANT SET / RE-SET PASSWORD అం ఆప్షన్ ద్వారా పొందే అవకాశాన్ని వెబ్‌సైట్ నందు ఏర్పాటు చేశారు.

ప్రస్తుతం ప్రాన్ అకౌంటు నందు పొరపాటుగా నమోదు కాబడిన అంశములు గాని, భవిష్యత్తులో వచ్చే మార్పులు, చేర్పులు ఐన క్రింద తెలుపబడిన అంశములు సవరించుటకుగాను సంబంధిత ఫారం-యస్-2 ద్వారా సంబంధిత నోడల్ అధికారుల ద్వారా (DDO /STO) పంపుకొని సవరించుకొనవలసి యున్నది.

1)Personnel 2) Nomination 3) Bank A/c. 4) Scheme 5) Employment 6) KYC Details.

ముందుగా అకౌంటు నందు నమోదు కాబడిన పై అంశములను వెబ్‌సైట్‌లోని View Option నందలి Personnel/Account Details డౌన్‌లోడ్ చేసి,సమాచారంలో పొరపాట్లు ఉన్నవో / లేవో సరిచూచుకొనవలెను. <u>www.cra-nsdl.com</u> వెబ్‌సైట్ ద్వారా క్రింద తెలుపబడిన ఆంశములు వ్యక్తిగతంగానే మార్పు చసు కొనవచ్చును.

1) Updation of E-Mail Address & Mobile No. through **<u>Demographic Change Option</u>**
2) Password Change through **<u>Password Management Option</u>**
3) Duplicate PRAN CARD issue **through <u>View</u> OR <u>Demographic Change Option</u>**
4) Change Scheme Preference & PFM's through **<u>Transact Online Option</u>**

కాని <u>www.cra-nsdl.com</u> వెబ్‌సైట్ లోని View Option నందలి Personnel/Account Master Details (అభ్యర్థి పేరు, తండ్రి / భార్య / భర్త పేరు, పాన్ నెంబరు, రెసిడెన్సు అడ్రసు, నామినీ వివరాలు & వాటాలు, ఇ-మైల్ నెంబరు & ఫోను నెంబరు, బ్యాంకు అకౌంటు వివరాలు వగైరా.,) సవరణలు అన్నియూ సంబంధిత STO పరిధిలోనే అవకాశం కలదు.

కావున మార్పు / సవరణ చేయవలసిన పైన తెలుపబడిన Master Details సంబంధిత Form – S2 లోని సెక్షను - ఎ. బి. సి & డి ల నందు పొందు పరచి, సంబంధిత DDO గారిచే ధృవీకరించి, ఉద్యోగి ఆర్జీ ద్వారా STO గారికి తగుచర్య నిమిత్తం సమర్పించగా, వెంటనే సంబంధిత STO గారు పొందుపరచిన ఆంశాలను సవరణ చేయుదురు.

అదే విధంగా ఉద్యోగి ఫోటోను, సంతకమును మాత్రము సవరణ చేయుటకు గాను సంబంధిత ప్రొఫార్మాలు S7&S8 ద్వారా సంబంధిత నోడల్ అధికారుల ద్వారా చేసుకొనవలెను. దీనిని బట్టి ప్రతి ఉద్యోగికి కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం అని గుర్తించాలి.

***రాష్ట్రోపాధ్యాయ సంఘం,ఆంధ్రప్రదేశ్,గుంటూరు జిల్లా వారియొక్క అభినందనలతో...*** Ratnam-Rafi